క్లుప్తంగా

జిల్లా టాపర్‌కు అభినందన



నైనా రెడ్డిని అభినందిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్‌టౌన్: పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచిన నల్ల నైనా రెడ్డిని బుధవారం జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఫైజాన్ హైమద్ తన కార్యాలయంలో అభినందించారు. పట్టణంలోని వాసవి ఒలంపియాడ్ పాఠశాలలో చదువుతున్న నైనారెడ్డి 600కు గాను 589 మార్కులు సాధించింది. దీంతో తల్లిదండ్రులు నల్ల లక్ష్మి–భూపాల్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. డీఈఓ రామారావు ఉన్నారు.

పనులు నాణ్యతతో చేపట్టాలి

లోకేశ్వరం: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను నాణ్యతతో వేగంగా చేపట్టాలని తహసీల్దార్ మోతీరాం అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను తహసీల్దార్ పరిశీలించారు. మండలంలో ఇప్పటివరకు 1,005 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమేశ్, ఈవోపీఆర్డీ సోలమాన్‌రాజ్, ఈసీ అనిల్ ఉన్నారు.

దిలావర్‌పూర్ కళాశాలకు రాష్ట్ర స్థాయి ర్యాంకు

దిలావర్‌పూర్: ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విభాగంలో దిలావర్‌పూర్ కళాశాలకు పదో ర్యాంకు లభించిందని ప్రిన్సిపాల్ సుదర్శన్ వెల్లడించారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో కళాశాల ప్రగతిపై అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రథమ సంవత్సరంలో 133మందికి గాను 113 మంది ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరంలో 138 మందికి గాను 118 మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. 85.24 శాతం ఉత్తీర్ణత శాతం సాధించి రాష్ట్రస్థాయిలో 10వ స్థానంలో నిలిచినట్లు వివరించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

భైంసాటౌన్: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బి.నారాయణ్‌రావు పటేల్ పలువురు లబ్ధిదారులకు సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ముథోల్ మండలంలోని ఎడ్‌బిడ్‌కు చెందిన గుండంపల్లి రాజవ్వకు రూ.60వేలు, గజ్జవ్వకు రూ.30వేల విలువైన చెక్కులను అందించారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చంద్రే, మాజీ ఎంపీపీ రాంచందర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, ఓం ప్రకాశ్, పోతారెడ్డి పాల్గొన్నారు.

బియ్యం అమ్మితే కార్డు రద్దు

తానూరు: ప్రభుత్వం అందించే సన్నబియ్యం అమ్ముకుంటే లబ్ధిదారుల రేషన్‌కార్డులు రద్దు చేస్తామని తహసీల్దార్ లింగంమూర్తి అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కడుపునిండా భోజనం చేయాలని పేదలకు అందిస్తున్న సన్నబియ్యంతో కొందరు అక్రమార్కులు వ్యాపారం చేస్తున్నారని పేర్కొన్నారు. లబ్ధిదారుల నుంచి బియ్యం కొన్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

నర్సాపూర్(జి): చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీటీ వాహీదొద్దీన్ అన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో బుధవారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఏఎస్సై శంకర్, ఆర్‌ఐ నవత జ్యోతి, కానిస్టేబళ్లు, గోవింద్‌రెడ్డి పాల్గొన్నారు.

బసవేశ్వరుడి జయంతి

కుభీర్:మండల కేంద్రంలోని శివాలయంలో వీరశైవుల దైవం బసవేశ్వరుడి జయంతిని బుధవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ప్రకాశ్, నగేశ్, గంగారాం, శివలింగు తదితరులు ఉన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మల కల్యాణం బుధవారం కమనీయంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆలయ సమీపంలో పల్లకిసేవ, పూజ, హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సంఘ సభ్యులు కందగిరి నరేందర్, నవీన్, గిరిధర్ పాల్గొన్నారు.

హెడ్‌క్వార్టర్స్‌లో పరేడ్

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో బుధవారం దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా హోంగార్డ్స్ పరేడ్ చేపట్టారు. అధికారులు మాట్లాడుతూ.. క్రమశిక్షణ పాటిస్తూ పోలీస్‌శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని హోంగార్డులకు సూచించారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆర్‌ఐలు రామ్ నిరంజన్, శేఖర్, రామకృష్ణ, రమేశ్, ఆర్‌ఎస్సైలు రవికుమార్ ,రవి, జిల్లాలోని హోంగార్డులు పాల్గొన్నారు.

‘పది’ ఫలితాల్లో సర్కారు సత్తా

పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలవగా.. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా వారిని కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, టీచర్లు అభినందించారు.



భవ్యశ్రీ నైనం శృతిక నైనం చైత్ర

లక్ష్మణచాంద: మండలంలో 320 మంది పదో తరగతి పరీక్షలు రాయగా 281 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో అశోక్‌వర్మ తెలిపారు. వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 70 మంది పరీక్షలు రాయగా 61 మంది ఉత్తీర్ణులయ్యారు. నైనం శృతిక 552 మార్కులతో, నైనం చైత్ర 547 మండలటాపర్లుగా నిలిచారు. లక్ష్మణచాంద జెడ్పీ ఉన్నత పాఠశాలలో 78 మంది పరీక్షలు రాయగా 65 మంది ఉత్తీర్ణులవగా జడ్డి అజయ్ 543 మార్కులు సాధించాడు. పార్‌పెల్లి ఉన్నత పాఠశాలలో 20 మంది పరీక్షలు రాయగా 18 మంది.. దీక్షిత 510, రవళి 503 మార్కులతో రాణించారు. పీచర ఉన్నత పాఠశాలలో 36 మందికి 33 మంది ఉత్తీర్ణులవగా తిప్పని అనుష్క 536 మార్కులు సాధించింది. చామన్‌పెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 13 మందికి గాను 10 మంది ఉత్తీర్ణులయ్యారు. మల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 18 మందికి 12.. బాబాపూర్ పాఠశాలలో 40 మందికి గాను 37 మంది ఉత్తీర్ణులయ్యారు.
లక్ష్మణచాంద కేజీబీవీలో 45 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా వందశాతం ఉత్తీర్ణత సాధించారు. భవ్యశ్రీ 537 మార్కులు, లక్ష్మీ ప్రసన్న 535, మధుప్రియ 531 మార్కులు సాధించారు. వీరిని ఎస్‌వో నవిత, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



సిరి శ్లేష రక్షిత

మామడ మండలంలో..

మామడ: మండలంలోని మామడ, కొరిటికల్, పొన్కల్, కేజీబీవీ, రాశిమెట్ల ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు 98శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. పొన్కల్, రాశిమెట్ల, మామడ కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణులయ్యారు. మండలంలో మొత్తం 321 మంది పరీక్షలు రాయగా 316 మంది ఉత్తీర్ణత సాధించారు. పొన్కల్ పాఠశాలలో 13 మంది 500కు పైగా మార్కులు సాధించగా శ్లేష 551, రక్షిత 542 మార్కులు పొందారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను హెచ్‌ఎం అరవింద్‌కుమార్ అభినందించారు.

తానూరు మండలంలో 97 శాతం

తానూరు: పదో తరగతి ఫలితాల్లో మండలంలో 97.6 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో నరేందర్ తెలిపారు. తానూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో (తెలుగు, ఉర్దూ మీడియం పాఠశాలలు) కేజీబీవీ, ఆశ్రమ పాఠశాల, భోసి, కోలూరు, బెల్‌తరోడా జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఎల్వి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 94 శాతం, బోరిగాంలో 92 శాతం, ఝరి(బి)లో 88శాతం ఉత్తీర్ణత పొందినట్లు ఎంఈవో పేర్కొన్నారు.



శశికాంత్ బి.గాయత్రి

భోసి జెడ్పీ పాఠశాల విద్యార్థి జోగ్‌దాండ్ శేషికాంత్ 544 మార్కులు సాధించి మండల టాపర్‌గా.. అదే పాఠశాల విద్యార్థిని బి.గాయత్రి 543 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది.

సారంగపూర్ మండలంలో 92శాతం..



శ్రీనిధి నైనిక

సారంగపూర్: మండలంలోని 13 ప్రభుత్వ, ఓ ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో 92.95శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈఓ మధుసూదన్ తెలిపారు. మండలంలో 426మంది పరీక్షలు రాయగా 396 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కంకెట, బీరవెల్లి ప్రభుత్వ పాఠశాలలతోపాటు, సారంగాపూర్ వివేకానంద పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. బీరవెల్లి ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీనిధి 563, నైనిక 542 మార్కులు, జామ్ గురుకులం(బాలికలు) విద్యాలయానికి చెందిన కె.శృతి 556 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు.

కుభీర్ మండలంలో..



షణ్ముకప్రియ పవన్‌కల్యాణ్ పూజ

కుభీర్: మండలంలో 99.29 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో విజయ్‌కుమార్ తెలిపారు. మొత్తం 285మంది పరీక్షలు రాయగా పార్డి(బి)పాఠశాలకు చెందిన ఇద్దరు అనుత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. కుభీర్, కుభీరు ఉర్దూ మీడియం, కెజీబీవీ, ఎల్‌బీఎం, దొడర్నా, మాలేగాం, పల్సి, నిగ్వా పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత నమోదైనట్లు వివరించారు. కేజీబీవీ విద్యార్థిని షణ్ముకప్రియ 569, కుభీర్ ఉన్నత పాఠశాలకు చెందిన పవన్ కల్యాణ్ 549, కేజీబీవీ విద్యార్థిని పూజ 539 మార్కులు సాధించారు.

లోకేశ్వరం మండలంలో..



ఉషశ్రీ



అతిబా

లోకేశ్వరం: మండలంలోని పంచగుడి, కన్కపూర్, పిప్రి, గడ్‌చాంద, రాజూర, లోకేశ్వరం, మన్మద్, పుస్పూర్, కేజీబీవీవీ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈవో చంద్రకాంత్ తెలిపారు. మండలంలో 234 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. లోకేశ్వరం ఉన్నత పాఠశాలకు చెందిన ఉషశ్రీ, అతిభాకు 552 మార్కులు, శరణ్య, భవాని 550 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

దస్తురాబాద్ మండలంలో..



సాహిత్య

దస్తురాబాద్: మండలకేంద్రంలోని కేజీబీవీ, మున్యాల, దస్తురాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాలలతోపాటు మల్లాపూర్ ఆశ్రమ పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో గంగాధర్ తెలిపారు. కేజీబీవీ విద్యార్థిని సాహిత్య 550 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

కుంటాల మండలంలో 95 శాతం



విఘ్నేష్ సుప్రియ

కుంటాల: మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో ముత్యం తెలిపారు. ఆదర్శ పాఠశాల, కుంటాల, ఓలా ఉర్దూ మీడియం పాఠశాలల్లో 100 శాతం,కల్లూరు కేజీబీవీలో 95 శాతం, ఓలా పాఠశాల(తెలుగు మీడియం)లో 92 శాతం, లింబా(కె) ఉన్నత పాఠశాలలో 87 శాతం, కల్లూర్ ఉన్నత పాఠశాలలో 72 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆదర్శ పాఠశాలకు చెందిన విఘ్నేష్572, సుప్రియ 572, గజానంద్560 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కాసు నవీన్‌కుమార్ తెలిపారు. కల్లూరు వాసవి ఉన్నత పాఠశాలలో హరిప్రియ 558, సాయిఅంకిత్ 527 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సాయిలు తెలిపారు.

కడెం మండలంలో వందశాతం..
కడెం: మండలంలోని లింగాపూర్, అల్లంపల్లి జీయర్‌గురుకులం, పాతమద్దిపడగ, నచ్చన్‌ఎల్లాపూర్ గురుకులం, అంబారిపేట్ పాఠశాలల విద్యార్థులు పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో షేక్ హుస్సేన్ పేర్కొన్నారు. లింగాపూర్ పాఠశాలకు చెందిన ఎం.జీవనజ్యోతి 563 మార్కులు, బి.అర్చన 554, ఎస్.వర్షిత 551, జీయర్ గురుకులంకు చెందిన బాదల అర్జున్ 550, ఎ.దీపక్‌కుమార్ 533, నచ్చన్‌ఎల్లాపూర్ గురుకులంకు చెందిన విద్యార్థులు బండారి రోషిణి 547, బి.శరణ్య 543 మార్కులు సాధించారు.



జీవనజ్యోతి



అర్చన

ఆపదలో 100కు డయల్ చేయాలి

నిర్మల్‌టౌన్: ఆపద వస్తే ఆందోళన చెందకుండా 100కు డయల్ చేయాలని పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నారీశక్తి ప్రోగ్రాంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని వెంకటాపూర్‌లో మహిళలకు, ప్రజలకు సైబర్ మోసాలు, చైన్‌స్నాచింగ్, ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్‌తో కలిగే దుష్ఫలితాలపై అవగాహన కల్పించారు. వేసవి సెలవుల్లో వేరే ఊళ్లకు వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సిబ్బంది ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన
లోకేశ్వరం: మండలంలోని కిష్టాపూర్‌లో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ అపరిచితులు కన్పిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఏఎస్సై గంగాధర్, మహిళా పోలీస్ వినీత తదితరులు ఉన్నారు.

నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్
ముధోల్ : నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్ నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి సీఐ నైలు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని నయాబాది కాలనీలో కార్డన్‌సెర్చ్ నిర్వహించి సరైన పత్రాలు లేని 41 బైక్‌లు, కారు, ఆటోను గుర్తించారు. పత్రాలు సరిగా లేని వాటికి జరిమానా విధించారు. అనంతరం కాలనీ వాసులతో సీఐ మాట్లాడారు. వాహనదారులు అన్ని పత్రాలు కల్గి ఉండాలని పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్డన్‌సెర్చ్‌లో ఎస్సైలు అశోక్, సంజీవ్ తదితరులున్నారు.



ముధోల్‌లో మాట్లాడుతున్న సీఐ నైలు

కిసాన్ సేవాసమితి సేవలు అభినందనీయం

భైంసాటౌన్: కిసాన్ సేవా సమితి సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ అన్నారు. బుధవారం పట్టణంలోని కిసాన్‌గల్లీలో సేవాసమితి ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కాలనీవాసులు, రైతుల కోసం అంబలి పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గల్లీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగాధర్, తూమోల్ల దత్తాత్రి, కిసాన్ సేవాసమితి అధ్యక్షుడు సాయినాథ్, రాజలింగు, గాలి రవి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.
ముధోల్ : మండలంలోని రువ్వి గ్రామంలో బుధవారం కోనేరు పోచమ్మ ఆలయంలో మూర్తి ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరై పూజలు చేశారు. మాజీ ఎంపీపీ నర్సాగౌడ్, మాజీ ఎంపీటీసీ సతీశ్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు పోతన్న, మధుపటేల్ తదితరులున్నారు.



అంబలి అందిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

అంబేడ్కర్ జయంతి

తానూరు: అంబేడ్కర్ అడుగుజాడల్లో నడిచి ఉన్నత స్థానాలకు ఎదగాలని భారతీయ బౌద్ధమహాసభ నాయకులు గంగాధర్ వాగ్మారే అన్నారు. బుధవారం మండలంలోని ఉమ్రి(కే) గ్రామంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచరంగి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహాసభ నాయకులు సాయినాథ్, గణపతి, షెట్టిబా, భీమ్ యూత్ నాయకులు మాధవ్‌రావ్, గోవింద్, కీర్తికుమార్, విశాల్, మనోహర్, సందీప్ పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

లక్ష్మణచాంద: వాహనాదారులు అన్ని ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని ప్రొబేషనరీ సుప్రియ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రాచాపూర్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. పీసీలు అశోక్, శ్రీలత తదితరులున్నారు. ఇక్కడ పని చేసిన ఎస్సై మాలిక్ రెహమాన్ బదిలీ కాగా..సుప్రియ ప్రొబేషనరీ ఎస్సైగా వచ్చారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

ముధోల్: మండలకేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ తీగల వెంకటేశ్‌గౌడ్ ప్రారంభించారు. సుదర్శన్, నాయకులు రమేశ్, మోహన్‌యాదవ్, జీవన్, ఉమేశ్, అశోక్ తదితరులు ఉన్నారు.
నర్సాపూర్(జి): మండలంలోని టెంబుర్ని గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పీఏసీ ఎస్ చైర్మన్ పీవీ.రమణారెడ్డి ప్రారంభించారు. వైస్‌చైర్మన్ చిన్న భోజన్న, శ్రీకాంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, భార్గవ్, దత్తు, రాజశేఖర్, సీఈఓ సుకుమార్ పాల్గొన్నారు.
లోకేశ్వరం: మండలంలోని రాయపూర్‌కాండ్లీ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం మల్లేశ్, సీసీలు శ్రీనివాస్, సుకుమార్, రాజేశ్వర్, మహేందర్, రైతు, సీఏలు ఉన్నారు.

అధికారులతో డీపీవో సమీక్ష

కుంటాల: మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో డీపీవో శ్రీనివాస్ సమీక్ష నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, గ్రామాల్లో నీటిఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై డీపీవో మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ కమల్ సింగ్, డీఎల్పీవో సుదర్శన్, ఎంపీవో రహీంఖాన్, సిబ్బంది, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలస్వామి కల్యాణం

లక్ష్మణచాంద: దక్షిణ భారతంలో అష్ట భుజాలు కల్గిన మండలకేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం వేణుగోపాలస్వామి– రుక్మిణి, సత్యభామల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ముందుగా వీడీసీ ఆధ్వర్యంలో స్వామివారి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణతంతు జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అడ్వాల రమేశ్, ముత్యంరెడ్డి, చిన్నయ్య, రాజు, పోశెట్టి తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సభ్యులు

ఖానాపూర్ మండలంలో విద్యార్థుల ప్రతిభ



శ్రీవాణి వృచిత రంజిత్



శ్రీవల్లి

ఖానాపూర్: పదో తరగతి ఫలితాల్లో ఖానాపూర్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల జెడ్పీహెచ్‌ఎస్, బాలికల ఆశ్రమ, బాలుర ఆశ్రమ, ఎంజేపీ బాలుర, ఎంజేపీ బాలికల, మైనార్టీ రెషిడెన్షియల్‌తో పాటు మండలంలోని మస్కాపూర్ కేజీబీవీ, రాజూరా, బీర్నంది, పాతఎల్లాపూర్, సుర్జాపూర్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఖానాపూర్ ఎంజేపీ(బాలికలు)లో 73 మందికి గాను 71 మంది 500కు పైగా మార్కులు సా. దించారని ప్రిన్సిపాల్ సృజనాదేవి తెలిపారు. శ్రీ వాణి 588 మార్కులు, వృచిత 587, ఎంజేపీ(బా లురు)లో రంజిత్ 570, అఖిల్ 567, హిరాలాల్ 562, మస్కాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో 129 మందికి 128 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ నరేందర్ రావు తెలిపారు. కె.శ్రీవల్లి 565, జె.రాజు 564, ఆదర్శిని 559, స్నిగ్ధ 558, రోహిత్ 557, రాహిల్, హర్షిని, 555, హర్షవర్ధన్ 554, నక్షత్ర, యో గేశ్, సింధు 553, అక్షిత, చరణ్ 551, నందిని 550, హీర 549, అలేఖ్య 548, సాత్విక్‌తేజ 548, నక్షత్ర 546, మస్కాపూర్ కేజీబీవీలో బి.లక్ష్మి 544 మార్కులు సాధించారు. సత్తన్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో 16 మందికి గాను 15 మంది ఉత్తీర్ణత సాధించారు.

సోన్ మండలంలో 95 శాతం ఉత్తీర్ణత

సోన్: మండలంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలలో 332 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 314 మంది ఉత్తీర్ణత(95శాతం) సాధించారని ఎంఈఓ పరమేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీఎస్ఎస్ జాఫ్రపూర్, మాదాపూర్, కేజీబీవీ, పోచంపాడ్ గురుకులంలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా జాఫ్రపూర్ ఉన్నత పాఠశాల శతశాతం ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు వివరించారు. 564 సాధించి మండల టాపర్‌గా ని లి చి న కేజీబీవీ విద్యార్థిని అభినయను ఎంఈఓ, ఎస్‌ఓ లతా దేవి అభినందించారు.



అభినయ

నర్సాపూర్(జి) కేజీబీవీలో వందశాతం

నర్సాపూర్(జి): మండలంలో 171 మంది పదోతరగతి పరీక్షలు రాయగా 161 మంది 94.15శాతం ఉత్తీర్ణులయ్యారు. మండలకేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులు వందశాతం ఉత్తీర్ణత సాధించగా సాయిప్రియ 541మార్కులతో టాపర్‌గా నిలిచింది. జెడ్పీహెచ్‌ఎస్‌లో 92 శాతం మంది ఉత్తీర్ణులవగా అర్ల సాయివర్ధన్ 522 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచాడు. జెడ్పీహెచ్‌ఎస్ ఉర్దూ మీడియంలో 94శాతం ఉత్తీర్ణత సాధించగా శారియా సదఫ్ 443 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. గొల్లమాడ జెడ్పీహెచ్‌ఎస్‌లో 87 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా సురేందర్ 419 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.



సాయిప్రియ సాయివర్ధన్

ఫలితాల్లో ఎస్‌ఆర్ ప్రభంజనం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ డీజీ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సష్టించారు. ఇందులో శివప్రియ 586 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. 550మార్కులకు పైగా ఐదుగురు, 500కు పైగా మార్కులు 30మంది సాధించారు. ఈసందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎస్.ఆర్ విద్యాసంస్థల డీజీఎం గోవర్ధన్‌రెడ్డి పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించారు. ఎస్.ఆర్ డీజీ స్కూల్ ప్రిన్సిపాల్ శిరీష, విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జి నాగేశ్, ఎస్.ఆర్ ప్రైమ్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంత్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

భైంసా మండలంలో..



పి.శ్వేత డబ్ల్యూ.సాక్షి శ్రీజ

భైంసాటౌన్: భైంసా మండలంలో 647 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 603 మంది(93.20 శాతం) ఉత్తీర్ణత సాధించారు. కామోల్, చుచుంద్, దేగాం గ్రామాల్లోని జెడ్పీహెచ్‌ఎస్‌లలో వందశాతం తిమ్మాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో 53.85శాతం మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. పట్టణంలోని మైనార్టీ బాలుర గురుకులం, సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకులంలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. సోషల్ వెల్ఫేర్ పాఠశాలకు చెందిన పి.శ్వేత 583, సాక్షి 575, ఎస్.దుర్గ 573, నిహారిక 569, పి.అంకిత 566 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సుమలత తెలిపారు. కేజీబీవీకి చెందిన జి.ఆకృతి 547 మార్కులు సాధించినట్లు ఎస్‌వో జ్యోతి పేర్కొన్నారు.
భైంసారూరల్: మండలంలోని మాటేగాం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీజ 555 మార్కులు, కామోల్ ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీరామ్ 519, తిమ్మాపూర్‌కు చెందిన రంజిత్ 513, చుచుంద్‌లో నరేశ్ 497, దేగాంలో ఆకాంక్ష 496, కోతల్‌గాంలో దివ్య 491 మార్కులు సాధించారు.

దిలావర్‌పూర్ మండలంలో..



ఎ.అశ్వీత జె.సామిక బి.మనూష

దిలావర్‌పూర్: మండలంలో 99.06 శాతం ఫలితాలు వచ్చాయని ఎంఈవో శంకర్ తెలిపారు. దిలావర్‌పూర్ కేజీబీవీ విద్యార్థినులు 39 మంది పరీక్షలు రాయగా వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పి.అశ్విత 561, జె.సామిక 557, బి.మనూష, ఎం.మహంతి 555 మార్కులు, మరో ఏడుగురు 540కి పైగా మార్కులు సాధించారు. వీరిని పాఠశాల ఎస్‌వో అపర్ణ, ఎస్‌ఆర్‌టీలు అభినందించారు. గుండంపల్లి ప్రభుత్వ పాఠశాలలో 23 మందికి గాను వందశాతం, దిలావర్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో 49 మందికి గాను 48 మంది, బన్సపల్లి పాఠశాలలో 16 మంది గాను 15 మంది ఉత్తీర్ణులయ్యారు.

ముధోల్ మండలంలో..



కిరణ్మయి శివకీర్తి

ముధోల్: మండలంలోని 17 పాఠశాలలకు గాను 16 పాఠశాలల్లో పదోతరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో రమణారెడ్డి పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే(బాలికలు) విద్యాలయం విద్యార్థిని డి.శివకీర్తి 581 మార్కులతో మండల టాపర్‌గా ని లిచింది. బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఎ.కిరణ్మయి 574 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

పెంబి మండలంలో వందశాతం



జి.స్మైలీ

పెంబి: మండలంలోని పెంబి జెడ్పీఎస్ఎస్, మందపల్లి కేజీబీవీ, జెడ్పీఎస్ఎస్, కోసగుట్ట ఆశ్రమ పాఠశాలకు చెందిన 93 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. మందపల్లి కేజీబీవీ విద్యార్థిని జి.స్మైలీ 547 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఈసందర్భంగా విద్యార్థిని పలువురు అభినందించారు.

కేంద్రాల్లో వసతులు కల్పించాలి

దస్తురాబాద్:వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, షామియానాలు, టార్ఫలిన్లు తదితర కనీస వసతులు కల్పించాలని తహసీల్దార్ సర్వరాజ్ నవాజ్ సూచించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ అధికారులు, ఐకేపీ సిబ్బంది, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. వాతావరణం వివరాలను రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేసి.. పంటలు తడువకుండా చూడాలన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ యాదవరావ్, ఏఈఓ తిరుపతి, ఏపీఎం గంగన్న, పలువురు సిబ్బంది తదితరులు ఉన్నారు.